క్లుప్తంగా

బాధ్యతలు స్వీకరించిన ఆర్డీవో



ఆర్డీవోకు పుష్పగుచ్ఛం ఇస్తున్న తహసీల్దార్

కోరుట్ల: నూతన ఆర్డీవోగా నియమితులైన ఎల్. జివాకర్ రెడ్డి బుధవారం పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజన్‌లోని తహసీల్దార్లు ఆర్డీవోకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కోరుట్ల తహసీల్దార్ కిషన్, మేడిపెల్లి, కథలాపూర్ తహసీల్దార్లు పాల్గొన్నారు.

గంగారెడ్డి కుటుంబానికి విద్యాసాగర్‌రావు పరామర్శ



పరామర్శిస్తున్న విద్యాసాగర్‌రావు, వసంత

జగిత్యాలరూరల్: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మారు గంగారెడ్డి కుటుంబాన్ని బుధవారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత పరామర్శించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబ సభ్యులను ఓదార్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ చిత్తారి స్వప్న, ఏఎంసీ మాజీ చైర్మన్ శీలం ప్రియాంక, నాయకులు పడిగెల గంగారెడ్డి, ఆసీఫ్, తుమ్మ గంగాధర్, స్పందన, స్వామిరెడ్డి, షఫీ పాల్గొన్నారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరం



ప్లే స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎస్సై

కథలాపూర్: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని కథలాపూర్ ఎస్సై నవీన్‌కుమార్ అన్నారు. బుధవారం కథలాపూర్ మండలకేంద్రంలోని మాస్టో పాఠశాలలో 'ప్లే స్టేషన్'ను, 'సెమినార్ హాల్'ను ఆయన ప్రారంభించారు. పాఠశాలల్లో విద్యార్థులకు ప్రత్యేకంగా కొన్ని గంటల సమయం క్రీడలకు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేశ్, హెచ్‌ఎం రంజిత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పల్లె రోడ్లకు నిధుల మంజూరుపై హర్షం



క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

పెగడపల్లి: మండల కేంద్రం నుంచి ఏడుమోటలపల్లి తాండా వరకు బీటీ రోడ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు కావడంతో రెండు గ్రామాల ప్రజల హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం పెగడపల్లిలో ప్రభుత్వ ఆస్పత్రి చౌరస్తా ఏడుమోటలపల్లి, పెగడపల్లి రైతులు సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు రాములుగౌడ్, మాజీ సర్పంచ్ రవినాయక్, మాజీ ఎంపీటీసీ అంజయ్య, నాయకులు విజయభాస్కర్, లక్ష్మీనారాయణ, ప్రశాంత్, తిరుపతిరెడ్డి, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కోర్టుకు హాజరైన రైతు సంఘం నాయకులు

జగిత్యాలఅగ్రికల్చర్: గత ప్రభుత్వం రైతులపై పెట్టిన ఓ కేసు విచారణ కోసం బుధవారం రైతు సంఘం నాయకులు జగిత్యాల కోర్టుకు హాజరయ్యారు. రైతు సమస్యలపై, ఎస్సారెస్పీ నీటి విడుదలపై రైతులు 2019లో ఆందోళన చేయగా దాదాపు 15 మంది రైతులు, రైతు సంఘ నాయకులపై జగిత్యాల రూరల్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసు విచారణ కోసం ఐదేళ్లుగా కోర్టు చుట్టూ తిరుగుతున్నారు. ఈ సందర్భంగా రైతు సంఘం రాష్ట్ర నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి మాట్లాడుతూ పొలాలు, తోటలను వదిలి పోలీస్‌స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కోర్టుకు హాజరైన వారిలో జిల్లారైతు నాయకులు రాంరెడ్డి, గంగారెడ్డి, సాగర్‌రావు, భూమరెడ్డి, బందెల మల్లయ్య, రత్నాకర్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, శ్యామ్‌సుందర్ ఉన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

- ప్రజలు సహకరించాలి
- మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి

జగిత్యాల: పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని, ప్రజలు సైతం భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి అన్నారు. బుధవారం నిర్వహించిన మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. జగిత్యాల పట్టణాభివృద్ధి, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టితో ముందుకెళ్తున్నామని, ప్రజలందరూ ఆరోగ్యకరంగా ఉండాలంటే పచ్చదనం పరిశుభ్రత పాటించాలన్నారు. పారిశుధ్యం మరింత మెరుగుపర్చడం కోసం చెత్త సేకరణకు 16 కొత్త ఆటోలను కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఇంటింటికీ చెత్త సేకరణ సమస్యను తీర్చే అవకాశం ఉంటుందన్నారు. అలాగే బీట్‌బజార్‌లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను వినియోగంలోకి తీసుకురావాడానికి రూ.25 లక్షలు కేటాయించామని, పట్టణంలో కుక్కల బెడద అత్యధికం అయిందని, ఆపరేషన్లు చేసినా తగ్గడం లేదని కొందరు కౌన్సిలర్లు లేవనెత్తారు. ఇప్పటి వరకు వెయ్యి కుక్కలకు ఆపరేషన్లు చేయించామని, మరికొద్ది రోజుల్లో పూర్తిస్థాయిలో తగ్గుతాయన్నారు. ఒకటో వార్డులో స్తంభాలు ఏర్పాటు చేసి లైట్లు పెట్టకపోవడంతో వార్డులో ఇబ్బందికరంగా ఉందని కౌన్సిలర్ కూసరి అనిల్ లేవనెత్తారు. పరిష్కరించేలా చూస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, రాంమోహన్, యాదగిరి, చరణ్‌తేజ, అనిల్, టీపీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలి

రాయికల్: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశపెట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని అడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి సూచించారు. బుధవారం రాయికల్ మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై ఎన్యుమరేటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో అన్ని అంశాలపై పూర్తిస్థాయిలో పూరించాలని, ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలవంచవద్దన్నారు.కార్యక్రమంలో తహసీల్దార్ ఖయ్యూం, ఎంఈవో సుష్మ, ఎంఈవో రాఘవులు, అధికారులు పాల్గొన్నారు.

జగిత్యాల: ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేపట్టాలని ఆర్డీవో మధుసూదన్ అన్నారు. బుధవారం మెప్మా కార్యాలయంలో ఎన్యుమరేటర్లకు శిక్షణ కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారికి కేటాయించిన బ్లాక్‌లలోని కుటుంబాలకు సంబంధించి షెడ్యూల్ పార్ట్-1, 2లలోని 75 ప్రశ్నలతో కూడిన కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలన్నారు.కార్యక్రమంలో మెప్మా ఏవో శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి, తహసీల్దార్లు పాల్గొన్నారు.

మల్యాల: మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం మండలంలోని 107మంది ఎన్యూమరేటర్లకు సమగ్ర సర్వేపై అవగాహన కల్పించారు. సర్వే పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి మనోజ్‌కుమార్ సూచించారు. తహసీల్దార్ మునీందర్, ఎంపీవో ప్రవీణ్, అధికారులు పాల్గొన్నారు.

ధర్మపురి: కుటుంబ సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో రవీందర్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం కుటుంబ సర్వే కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. వచ్చే నెల 6 నుండి 18 వరకు ఇంటింటికి వెళ్లి కుటుంబంలోని ప్రతి ఒక్కరి పేర్లు నమోదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో నరేశ్ కుమార్, ఏడీఏ రాంచంద్రం, అధికారులు కార్యదర్శులు పాల్గొన్నారు.

కథలాపూర్: కుల గణన సర్వేను ఎన్యూమరేటర్లు పకడ్బందీగా నిర్వహించాలని మండల ప్రత్యేకాధికారి మదన్‌మోహన్ అన్నారు. బుధవారం కథలాపూర్ రైతువేదికలో ఎన్యూమరేటర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 92 మంది ఎన్యూమరేటర్లను సర్వేకు నియమించామన్నారు. ప్రతీ ఎన్యూమరేటర్ కనీసం 150 కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో తహసీల్దార్ వినోద్, ఎంపీడీవో శంకర్, ఎంపీవో రాజశేఖర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ గౌతమ్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం:కుటుంబ సర్వేలో తప్పులుండొద్దని డీఆర్‌డీఏ పీడీ, మండల నోడల్ అధికారి రఘువరన్ కోరారు. మండలకేంద్రంలోని రైతువేదికలో ఇన్యూరేటర్లకు శిక్షణ ఇచ్చారు. తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో చంద్రశేఖర్, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

ముగిసిన ఉమ్మడి జిల్లాస్థాయి ఖోఖో పోటీలు



ఖోఖో ఆడుతున్న విద్యార్థినులు

మేడిపల్లి: ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి ఖోఖో పోటీలను మండలంలోని వల్లంపల్లి గ్రామంలో నిర్వహించారు. చివరి రోజు కావడంతో డీఈవో జగన్మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందించారు. అండర్-14 బాలుర విభాగంలో పెద్దపల్లి జట్టు ప్రథమ, జగిత్యాల జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. అండర్-14 బాలికల విభాగంలో జగిత్యాల జట్టు ప్రథమ, కరీంనగర్ ద్వితీయస్థానంలో నిలిచాయి. కార్యక్రమంలో వల్లంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనారాయణ, నిర్వాహకులు, బచ్‌పన్ స్కూల్ కరస్పాండెంట్ వెలమ నవీన్‌రెడ్డి, సింగిరెడ్డి నరేష్‌రెడ్డి, ఏనుగు రమేశ్‌రెడ్డి, చేపూరి నాగరాజు పాల్గొన్నారు.

పాఠశాలల్లో దీపావళి సంబరాలు

రాయికల్: పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ దీపావళి విశిష్టతను వివరించారు. విద్యార్థులు దీపాలు వెలిగిస్తూ టపాసులు కాలుస్తూ ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ధర్మపురి: పట్టణంలోని ఏసీఈ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం సాయంత్రం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

మల్యాల: మండలంలోని లాస్య పాఠశాలలో బుధవారం ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వికార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ రాజు, హెచ్‌ఎం సుష్మ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

మేడిపల్లి: అర్హత కలిగిన ప్రతి ఉపాధ్యాయుడు నవంబర్ ఆరో తేదీ వరకు ఓటు హక్కున మోదు చేసుకోవాలని పీఆర్‌టీయూటీఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనంద్ రావు, యల్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. భీమారం మండలం వెంకటరావుపేట్ జెడ్పీహెచ్‌ఎస్‌లో పదవి విరమణ పొందుతున్న మెందు మహేందర్ రెడ్డికి సన్మాన కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. కరీంనగర్ మెదక్ అదిలాబాద్ నిజామాబాద్ ఉపాధ్యా య ఎమ్మెల్సీగా వంగ మహేందర్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని కార్యక్రమంలో హెచ్‌ఎం రవీందర్ రెడ్డి, పీఆర్‌టీయూటీఎస్ మండల బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు .

ఆలయ నిర్మాణానికి విరాళం

మేడిపల్లి: భీమారం మండలంలోని మన్నెగూడెం పల్లగుట్టపై నిర్మిస్తున్న ఆలయాల నిర్మాణానికి తేలు నరేశ్ తన కుమారుడు రిశ్వంత్ పుట్టినరోజు సందర్భంగా రూ.4 లక్షల విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ బాధ్యులు సింగిరెడ్డి నరేశ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా దాతలు పలువురు అభినందించారు. కార్యక్రమంలో కట్కామ్ రమేశ్, హనుమండ్ల సతీష్, కొండ కిషన్, తేలు రాజేందర్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే రాయికల్ అభివృద్ధి

- పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కృషి చేయాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు



రాయికల్‌లో అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న విద్యాసాగర్‌రావు

రాయికల్: బీఆర్ఎస్ హయాంలోనే రాయికల్ అభివృద్ధి చెందిందని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అన్నారు. పట్టణంలోని అభయాంజనేయస్వామి ఆలయానికి విద్యాసాగర్‌రావు టీటీడీ బోర్డు మెంబర్‌గా ఉన్న సమయంలో రూ.10 లక్షలు మంజూరు చేయించారు. ఆ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను బుధవారం పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో రాయికల్‌ను మున్సిపాలిటీగా చేసి రూ.25కోట్లు మంజూరు చేశామని, పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చొరవతో బోర్నపల్లి బ్రిడ్జి మంజూరైందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఆరు గ్యారంటీల అమలులో విఫలమయ్యారని, ప్రతి కార్యకర్త సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యకర్తలంతా ఐకమత్యంగా ఉంటూ పార్టీ పటిష్టత కు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, నాయకులు బాబా, మహేందర్, శ్రీధర్‌రెడ్డి, బర్కం మల్లేశ్ పాల్గొన్నారు.

కోరుట్లలో..

కోరుట్ల: చార్జీల పెంపుభారాన్ని ఆపిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు అన్నారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. మాజీ ఎంపీపీలు, పార్టీ మండలాల అధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



మాట్లాడుతున్న సీఐ రవి

పెగడపల్లి: అంటరానితనం నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మల్యాల సీఐ రవి కోరారు. మండలంలోని వెంగళాయిపేటలో బుధవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. పౌరుని హక్కులు, కుల వివక్షత, అంటరానితనం రూపుమాపుట తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ కుల ప్రస్తావన లేకుండా ప్రజలందరు సమానంగా జీవించాలన్నారు. కులం పేరుతో దూషిస్తే చట్టరీత్యా నేర మవుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ జమున, ఎస్సై రవికిరణ్, పంచాయతీ కార్యదర్శి కిరణ్, జూనియర్ అసిస్టెంట్ తిరుపతి, అంబేడ్కర్ సంఘాల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాయికల్: మండలంలోని కిష్టంపేట గ్రామంలో బుధవారం పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ దేవదాస్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ సమానమేనని, ఎవరైనా కులం పేరుతో దూషిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలకేంద్రంలో మండలాధికారుల ఆధ్వర్యంలో బుధవారం సివిల్ రైట్స్ డే నిర్వహించారు. అధికారులు ఎస్సీ కాలనీలో పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కుల వివక్ష అంటూ ఏమైనా వివాదాలు జరుగుతున్నాయా అనే విషయాలపై ఆరా తీశారు.కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ మద్దెల నాగేశ్, కార్యదర్శి సాయినాథ్, సీఆర్‌పీ రాజశేఖర్ పాల్గొన్నారు.

ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని మానస ఎక్సలెన్స్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు కపిల్, సాయి విఘ్నేశ్ సిరిసిల్లలో జరిగిన ఉమ్మడి జిల్లాస్థాయి పోటీల్లో కబడ్డీ విభాగంలో కపిల్, బాస్కెట్‌బాల్ విభాగంలో సాయి విఘ్నేశ్ అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. నవంబర్ 3 నుంచి 5 వరకు మహబూబాబాద్‌లో జరిగే పోటీల్లో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రజితరావు అభినందించారు.

రైతులు దళారులకు పంటను విక్రయించొద్దు

మెట్‌పల్లి: రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని మెట్‌పల్లి సింగిల్ విండో చైర్మన్ కొమిరెడ్డి తిరుపతిరెడ్డి సూచించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం కొనుగోళ్లను ప్రారంభించారు. పంటలకు మద్దతు ధరలను అందించడానికి ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోళ్లలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.



సారంగాపూర్: వానాకాలం పంటలకు సాగునీరు అందించే ప్రక్రియ దాదాపు ముగిసింది. వానాకాలం ఎస్సారెస్పీ నీరు వదలితే కాలువ చివరి భూములకు నీరు వెళ్లకున్నా ఇబ్బంది కాలేదు. కానీ యాసంగి సాగు మరో నెల రోజుల్లో ప్రారంభిస్తారు. యాసంగికి పంటకైనా డీ- 53, 11 ఆర్ కాలువను శుభ్రం చేయిస్తే నాగునూర్, రంగపేట, ఒడ్డెరకాలనీ, పెంబట్ల, కోనాపూర్, పోచంపేట, జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట, పొలాస, అనంతారం తదితర గ్రామాలకు సాగునీరు అందించడం సులువవుతుంది. కాలువల్లో పిచ్చిమొక్కలు, చెత్త పేరుకుపోయింది. అధికారులు వెంటనే స్పందించి కాల్వలు శుభ్రం చేయించాలని రైతులు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వాజిద్ అలీ, డీఈ నీటిపారుదల శాఖ, సెల్ నంబర్: 7386825430

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్: 9705346639, 9440061630, 9705346643

ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి

సారంగాపూర్: బీర్‌పూర్ మండలం రేకులపల్లి గ్రామ శివారుల్లో గోదావరి తీరం వెంట ఏర్పాటు చేసిన లిఫ్ట్‌లకు పది రోజుల క్రితం ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయి వందల ఎకరాల్లో పంటలకు సాగునీరందక పంటలు ఎండిపోతున్నాయని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి బుధవారం జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ దృష్టికి తీసుకవచ్చారు. రేకులపల్లి గ్రామం కాలువ టెయిల్ ఎండ్ కావడంతో రోల్లవాగు ప్రాజెక్టు ద్వారా సాగునీరు ఆశించిన స్థాయిలో అందకపోవడంతో రైతుల పంటలు సాగుచేసుకోవడానికి గతంలో గోదావరి తీరం వెంబడి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఏర్పాటు చేయడం ద్వారా 700 ఎకరాలకు సాగునీరు అందుతూ వస్తుందన్నారు. ఇటీవల కురిసిన వర్షాలు, పిడుగులు, భారీ గాలులకు 400 కేవీఏ సామర్థ్యం గల ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి మొత్తం లిఫ్ పథకాల మోటర్లు నడవడం లేదన్నారు. ఈ కారణంగా పొలాలు ఎండుతున్నాయని వెంటనే ట్రాన్స్‌ఫార్మర్లు మంజూరూ చేయాలని ఫోన్‌లో మాట్లాడి, లేఖను సమర్పించారు. స్పందించిన కలెక్టర్ రెండు రోజుల్లో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



బట్టపల్లిలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

సారంగాపూర్: మండలంలోని నాయికపుగూడెం, బట్టపల్లి, పోతారం, భీంరెడ్డిగూడెం, మ్యాడారంతండా గ్రామాల్లో బుధవారం సారంగాపూర్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను విండో పాలక వర్గం సభ్యులు ప్రారంభించారు.కార్యక్రమంలోచైర్మన్ ఏలేటి నర్సింహ్మారెడ్డి, సీఈవో లైశెట్టి శివ, వైస్ చైర్మన్ పల్లపు బాపిరాజు, డైరెక్టర్లు, సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

అల్లీపూర్‌లో కొనుగోలు కేంద్రం ప్రారంభం

రాయికల్: మండలం అల్లీపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని బుధవారం తహసీల్దార్ ఖయ్యూం ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో ముక్తేశ్వర్, చైర్మన్ అత్తినేని శంకర్, సెక్రటరి శేఖర్, ఏఈవో సుమలత, సింగిల్ విండో చైర్మన్ రాజలింగం, గ్రామస్తులు పాల్గొన్నారు.

మల్లాపూర్: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని ప్యాక్స్ చైర్మన్ బద్ధం అంజిరెడ్డి అన్నారు. మల్లాపూర్ మండలంలోని సిరిపూర్, నడికుడ, మొగిలిపేట గ్రామాల్లో బుధవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి తేమ శాతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో ప్యాక్స్ సీఈవో రాజేశ్వర్ రెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్, డైరెక్టర్లు, రైతులు, సహకార సిబ్బంది పాల్గొన్నారు.

వెల్గొండ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



ఆహారపదార్థాలు పరిశీలిస్తున్న ఉపాధ్యాయులు

బుగ్గారం: మండలంలోని వెల్గొండ ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఆహార పదార్థాల తయారీపై విద్యార్థులకు అవగాహన కల్పించడంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. దీనిలో భాగంగా పలువురు విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ఇంటి వద్ద తయారు చేసుకుని వచ్చి పాఠశాల ఆవరణలో ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన పలు ఆహార పదార్థాలను స్థానికులు,విద్యార్థుల తల్లిదండ్రులు కొనుగోలు చేసి రుచి చూశారు. రుచికరమైన ఆహార పదార్థాలను తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం మోహన్‌రెడ్డి బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో బోయినపెల్లి ఆనందరావు,అమరనాథ్‌రెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి, విజయ్‌కుమార్,భాస్కర్‌రెడ్డి,కుమార్,సీఆర్‌పీ పురుషోత్తం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

మేడిపల్లి: మండల కేంద్రంలోని బొంగోని చిన్న గంగారాం,విజయలక్ష్మి, మన్రిపెల్లి భానుచందర్‌లకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు తెలిపారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు మ్యాదరి లాజర్, నాయకులు ఉరుమడ్ల నర్సయ్య, బలగం రాజేశ్, మార్గం నవీన్, తోట రాజేందర్, సాయితేజ,మ్యకల రాజు పాల్గొన్నారు.

లైన్‌మెన్లకు సన్మానం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల విద్యుత్ శాఖ లైన్‌మెన్‌గా పనిచేసిన లతీఫ్ ఇటీవల బదిలీ కాగా, ఆయనతో పాటు, కొత్తగా విధుల్లో చేరిన వేణును బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులు ఘనంగా సన్మానించారు.

రాకపోకలు ప్రారంభం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం అనంతారం గ్రామ శివారులో జగిత్యాల-ధర్మపురి జాతీయ రహదారిపై రోడ్డాం మరమ్మతు పనులు పూర్తి కావడంతో బుధవారం సాయంత్రం నుంచి రాకపోకలు ప్రారంభించినట్లు రూరల్ ఎస్సై సదాకర్ తెలిపారు. భారీ వాహనాలతో పాటు, అన్ని వాహనాలకు వెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. వాహనదారులు నిబంధనలు పాటించాలన్నారు.